## కామెడీ కథ

### అర్థరాత్రి 12 గంటలవుతూనే లోకమంతా సందడి!

# ఓ ఇంటి విప్లవం

**టి.వి.లో 'హేపీ న్యూ ఇయర్' అంటూ రంగు రంగుల అక్షరాల అల్లికలు. వీధిలో ఎవరో ఒ ...ణాసంచా పేల్చటంతో ఒక్కసారిగా ఉలిక్కిపడింది అనసూయ. అప్పటివరకూ కళ్లప్ప...గించి టి.వి.చూస్తున్నదల్లా-కొత్త సంవత్సరంలోకి అందులోనూ నూతన సహస్రాబ్దిలోకి అడుగుపెట్టినందుకు-ఆ భావనకు కాస్త థ్రిల్‌గా ఫీలయింది.**

''రెండువేల ఒకట సంవత్సరంలోకొచ్చాం గదా! ప్రపంచంలో ఏ... మార్పులు వస్తాయి? ఏదో వచ్చేలాగానే ...ంది ఈ హడావుడి చూస్తుంటే!'' అంది ...క్కనే కూర్చుని రిమోట్‌తో ఛానల్స్ మార...స్తూ ఎందులో. ఏమొస్తుందో అని ఆత్రంగా ...ాస్తున్న మొగుడ్ని ఉద్దేశించి.

''మార్పులా-నీబొ...దా? పొద్దుపోయింది. పోయి పడుకోరాదూ?' అన్నాడు విసుగ్గా ఆనందరావు.

''నాకేనా పొద్దుపో...ంది? మీకు మాత్రం అర్థరాత్రి దాటలేదు ... టపటపా ఛానల్స్ మారుస్తూ, దేన్నీ స్థి...తంగా చూడనివ్వరు. ఆ..అన్నట్టు ఇది కొ... సంవత్సరమండోయ్. బొండా-గిందా అంటే ఊరుకునేది లేదు!'' అంది కాస్త కోపంగా.

''నీ మొహం! కొ... సంవత్సరం అయితే ఏంటి? నీకేమన్నా కొమ...్మలొచ్చాయా?''

''వచ్చినా వస్తాయి! ...మైనా ఇంకానా? ఇక పై నేను సహించను'' అం...ా ఏదో అనబోయింది అనసూయ.

ఫోన్ రింగవటంతో ...రగెత్తాడు ఆనందరావు. అప్పట్నించి 'హేపీ న్యూ ఇయర్' అంటూ ఓ అరగంట దాకా ఫోన్‌కా...ల్స్ వస్తూనే వున్నాయి. టి.వి.ఆఫ్ చేసి మంచ...ెక్కింది అనసూయ. 'రేపటి ఉదయంలో ఏదన్నా కొత్తదనం వుంటుందా? ఎప్పట్లా శుభాకాంక్షలు చెప్పుకుంటూ స్వీట్లు ప...చుకోవటం..గుడికెళ్లి రావటం..టి.వి.లో ...ోగ్రామ్స్ చూడటం, అంతేనా? కాదు. ఏదైనా కొత్తదనం వుండాలి. వుండి తీరాలి.' ఆలోచి...స్తానే కునుకు తీసింది.

పాలవాడి కేకతో బ...కంగా లేచింది. వాకిలి తలుపు తీసింది. సూ...ర్యుడు మామూలుగానే ఉదయించాడు. ఎప్పట్లాగే వాకిలి ముంగిట పేపరు పడి వుంది. అత్తగారు లేచి ఎప్పట్లానే గోవింద నామాలు పాడుకుంటూ బాత్‌రూంలో స్నానం చేస్తోంది. 'ఇంత చప్పగా తెల్లారిందేమిటి? ఇది కొత్త శతాబ్దం! ఇలా కాదు ఏదో మార్పు వుండాలి. దానికి తను ఉత్సాహం తెచ్చుకోవాలి' అనుకుంటూ రొటీన్‌లో పడింది. ఆనందరావు ఎప్పట్లాగే ఎనిమిది గంటలకు బద్ధకంగా లేచి-మొహం కడుక్కుని కాఫీ తాగుతూ-టి.వి.చూస్తూ కూర్చున్నాడు.

''ఇవాళ వంకాయ కూర చెయ్!'' అన్నాడు ఆనందరావు-ఫ్రిజ్‌లోంచి కూరలు తీస్తున్న అనసూయనుద్దేశించి.

అనసూయ ఒళ్లుమండింది. 'ఇవాళ..ఇవాళ కూడా అదే అథార్టీనా?' అనుకుని ''ఊహు. టెంకాయ కూర చేస్తా!'' అంది పెంకిగా.

''తప్పుతల్లీ. ఆడదానికి భర్తకోరిక తీర్చడమే పరమావధి! వంకాయ కూరే చేయి!'' అంది ఆనందరావు తల్లి అనసూయ అత్తగారూ అయిన సక్కుబాయమ్మ పూజగదిలోంచి.

''మళ్లీ మొదలెట్టారా అత్తయ్యా?..దయచేసి ఇక్కడి మా మాటలు చెవిన పెట్టకండి. ప్లీజ్..'' అంది అనసూయ.

''తప్పుతల్లీ..పెద్దవాళ్లన్నదెందుకు? చిన్నవాళ్ల తప్పుల్ని సరిద్దిటానికేగా?''

''ఇప్పుడేం పెద్ద తప్పు జరిగిపోయిందత్తయ్యా? ఇవాళ టెంకాయ కూర చేస్తానన్నాను అంతేగా? ఛ. ఏం జన్మ..హాయిగా ఏ అమెరికాలోనో పుట్టివుంటే పోయేది'' అన్నది అనసూయ ఫ్రిజ్‌డోర్ విసురుగా మూసేస్తూ.

''నెమ్మది..ఆడదానికంత దూకుడు పనికిరాదు!'' అని ఓ హెచ్చరిక పడేసి ''తప్పుతల్లీ..అలా అనుకోకూడదు. ఈ వేదభూమిలో పుట్టినందుకు ఎన్ని జన్మల్లో ఎంత పు... కుని వుంటావు. అందులోనూ ఈ ఇం...లివి కావటం నీ పూర్వజన్మ సుకృతం! ... సక్కుబాయి.

''అవునూ..నాకు తెలీక అడు... అత్తయ్యా! ఆ పురాణాల్లో ఏమున్నాయి? ...ళ్లకు నీతులేనా? ఇంకా ఏమన్నా వున్నాయా...

''తప్పుతల్లీ..పెద్దవాళ్లు చెప్పింది ... తప్పు ఎందుకు? ఏమిటి? అని నిలదీ... డదు''

''అదే ఎందుకూ? అని అడుగుతున్నా...'' అంటూ పూజగది గుమ్మంలో నిలబడింది.

''తప్పుతల్లీ..ఆడజన్మ ఎత్తాక..'' అం... ఏదో అనబోయిన ఆవిడ్ని వా...

''అవునూ..అత్తయ్యా..ఆడదేవుళ్లు బో...మంది వున్నారుకదా. మీరేమిటి అన్నీ మగదేవుళ్ల ఫొటోలే పూజిస్తున్నారు? మనం ఆడ... మనమున్నా దేవతల్ని సపోర్టు చేయొద్దా. ఇవాళే బజార్నించి తెప్పిస్తానుండండి!'' అంది దేవుళ్ల ఫొటోల్ని చూస్తూ.

''పిచ్చితల్లీ! దేవుడికి 'ఆడ-మగ' ఏంటి? అవన్నీ మనం ఆపాదించుకున్నవే! మనం ఏ రూపంలో భావిస్తే ఆ రూపంలో వుంటాడు. ఈ చరాచర సృష్టికి మూలాధారం ఒకే ఒక దివ్య జ్యోతి. అదే భగవంతుడు'' బోధించటం అన్నది సక్కుబాయమ్మకిష్టమైన సబ్జక్టు. అందుకే అతి ఉత్సాహంగా చెప్పింది.

''అలాంటప్పుడు మనం స్త్రీ రూపాన్నే ఆరా...దించుకుని 'భగవతీ!' అనుకోవచ్చుగా, ... అత్తయ్యా..మీ మాటలు చాలా త...గా వుంటాయి. అయినా ఇన్నాళ్లూ ఇది నేను గమనిం...చనే లేదేమిటబ్బా. 'మగ' దేవుళ్లని కాక 'ఆడ' దేవుళ్లని కొలవాలన్న ఆలోచన 'ఇవాళే' ఎందుకొ...చ్చింది. ఆ..అవును. ఇవాళేదో నాకు జ్ఞానో...దయం అయినట్టుంది. అబ్బ ఎలాంటి మాట... చాలా బావుంది!'' అంది ఉత్సాహంగా.

''పిచ్చితల్లీ..నీకింకా చిన్నతనం!'' అంది జాలి పడుతూ సక్కుబాయి.

''అన్సూయా!'' ఆనందరావు కేక పెట్టాడు.

ఒక్కసారిగా జడుసుకుంది అనసూయ. ... మీద కొట్టుకుని- థూ థూ ఇదేం పాడు ... వాటు ఈయనకి వున్నట్టుండి అదిరిపడేట్టు ... వటం అనుకుని.

''నా పేరునట్లా చిత్రవధ చేసే అధికారం ... రిచ్చారు మీకు? చక్కగా 'అనూ' అనొచ్చుగా? మిమ్మల్ని కాదు మావాళ్లననాలి. ఇంకేం ... నట్టు ఈ మాయదారి పేరే పెట్టాలా? ... ఎవరి పేరు వాళ్లే పెట్టుకునే స్వతంత్రం వుండా...



ఇష్టం లేని పిలుపులతో జీవితాంతం చిత్రవధ ఎందుకు పడాలి? '' అం ఆవేశంగా.

''తప్పుతల్లీ..అలా ( ల్చించే హక్కు మనకు లేదమ్మా. అయినా పేర ో ఏముంది? ఇంకా నయం! మా రోజుల్లో పేరు పెట్టి పిలవటం నామోషి!'' అంది విరక్తి సక్కుబాయి.

''వెనకటికెవరో అన ట్టు- 'పేరులోనేమున్నది' అత్తయ్యా! ఉ ాహరణకి మీ పేరు చూడండి. 'సక్కుబాయి' అన్నది అస్సలు మీకు అతకదు. బోధిసత్వుడి వారసురాలిలా వుండే మీకు 'బోధిలక్ష్మి' అం ే సరిగ్గా సరిపోయేది. అలాగే మీ అబ్బాయి పే చూడండి. ఆనందరా వేంటి? ఎప్పుడూ వ ఖం ముటముటలా డుతూ వుంటుంది క ! అందుకని 'చిరాకురావు' అనేది సరిగ్గా సరిప తుంది.

''ఇదిగో నిన్నే! పిలి ్తే నీక్కాదూ? ఇవాళ వంట కార్యక్రమం మొ ాలెట్టేదేమన్నా వుందా? లేదా?'' అన్నాడు చిరాక ా ఆనందరావు.

''ఏవిటీ? ఇవాళ టి వి.లో ప్రత్యేక వంటల కార్యక్రమం వుందా? చె ్పరేం మరి?'' అంటూ అనసూయ వచ్చి తన ఓ కుర్చీ లాక్కుని కూర్చుంది.

''చూడు! నాకు ోలెడు ఆకలేస్తోంది. కోకులు మాని తింటానికి ఏదయినా పడేయ్!'' అన్నాడు ముఖాన్ని చిటచిట లాడిస్తూ.

''దొడ్డినిండా బోలెడు గడ్డిపెరిగింది. పీకి పడేయనా?'' అంది అమాయకత్వం నటిస్తూ.

ఆనందరావు తీవ్రంగా చూశాడు. ఆ చూపుకే శక్తివుంటే పాపం అన్సూయ బూడిదై మిగిలేది.

''తప్పుతల్లీ! మొగుడ్ని పట్టుకుని అంతలేసి మాటలు అనకూడదు.''

పూజగదిలోంచి మళ్ళీ మాటలు దూసుకొచ్చినయ్.

'దేవుడా' అంటూ జుట్టు పీక్కోబోయి- అవునూ..తను కూడా ఇలా పిలుస్తోందేమిటి? 'దేవతా' అనికదా అనాల్సింది' అనుకుని లెంపలేసుకుని-

''లేదత్తయ్యా! నేనాయన్ని పట్టుకోలేదు. చాలా దూరంగా కూర్చున్నాను. మీరు ప్రశాంతంగా పూజ చేసుకోండి'' అన్నది గట్టిగా.

''అవునూ..ఇంతకీ వంకాయ కూర చేస్తున్నావా-లేదా?'' అనడిగాడు ఆనందరావు-టి.వి.లో తైతక్కలాడుతున్న హీరోయిన్ని శల్య పరీక్ష చేస్తూ.

''వంకాయకూర టెంకాయ వేసి చేస్తాలే! చేయక ఛస్తానా?. అవునూ ఆ కూర ఇంత ఇష్టమైనప్పుడు మీరే చేసి చూపెట్టవచ్చుగా?''

''అది నా డ్యూటీ కాదు!'' అన్నాడు భుజాలెగరేస్తూ.

''తప్పుతల్లీ. మొగుడ్ని పట్టుకుని వంట చేయమని...'' సక్కుబాయి

''అబ్బబ్బ..అరిగిపోయిన ఈ రికార్డులో తల వాచిపోతోంది'' విసుక్కుంది అనసూయ.

''ఎవర్ని? మా అమ్మనే?'' అన్నట్టు అనసూయ వైపు అనుమానంగా చూశాడు ఆనందరావు.

టి.వి.వైపు చూస్తూ- ''ఇదే... వేసిందే వేస్తున్నాడు. ఛానెల్ మారుద్దురూ..బోర్!'' అంది మాట మారుస్తూ.

''ఏమిటి పొద్దున్నే ఇంత తీరిగ్గా టి.వి. ముందు సెటిల్ అయ్యావ్?''

''అక్కడికి తీరికంతా మీ మగాళ్ల సొంతమే అయినట్టు..మాకూ తీరిగ్గా వుండటం వొద్దూ!''

''నాకు ఆఫీసుంది! ఆదివారం కాదు''

''నాకూ బోలెడు పుస్తకాలున్నాయి. చదవాల్సినవి! నాకు ఆదివారం కూడా తీరిక వుండదు

**గొల్లపూడి రాజ్యలక్ష్మి**

సుమండీ!''

''నీదీ-నాదీ ఒకటే?''

''ఒకటే ఎలా అవుతుంది? మీది ఉదరని మిత్తం. నాది జ్ఞానోదయం కోసం!''

''అందుకేనా? మాటల్లో బాగా రాటు తేలుతున్నావ్?''

''థాంక్స్ ఫర్ ద కాంప్లిమెంట్! ఏవిటో ఇంకా నేర్చుకోవాల్సింది చాలా వుందండీ!''

''నీది అమాయకత్వమో-అతి తెలివో నాకు అర్థమై చావట్లేదు!'' విసుక్కున్నాడు.

''ఇంతోటికి చావటం ఎందుక్కానీ..ఏవిటో నాకివాళ మహాబద్ధకంగా వుంది. ఎంచక్కా ఆఫీసుకి సెలవుపడేస్తే- ఇద్దరం హోటల్లో తినొచ్చు!'' అంది వొళ్లు విరుచుకుంటూ.

ఆనందరావు టి.వి.లోని హీరోయిన్ని వదిలేసి- అనసూయని శల్య పరీక్ష చేస్తూ- ''నీకు బద్ధకంగా వుందని నేను శెలవు పడేయాలా? అసలు నువ్వేమనుకుంటున్నావు నా గురించి'' అన్నాడు కోపంగా.

''మీ గురించా? ఎందుకులెండి! చెప్పటం బావుండదు. ఫీలవుతారు'' అంది నవ్వుతూ.

''తప్పుతల్లీ..భర్తతో వాదనకి దిగకూడదు'' సక్కుబాయి.

''ఓ..అన్నట్టు అత్తయ్య వుందికదూ. అసలూ నేను ఈ ఇంటికి కాపురానికొచ్చిన ఈ ఏడాది నుంచీ చూస్తున్నాను. ఆవిడ చేసే పూజ ఏమిటో నాకర్థం కాదు. ఎంతో వెరైటీ కదూ? అంతదూరంగా వున్నా-మనం మాట్లాడుకునే మాటలు ఎంత బాగా వినిపిస్తాయో!''

''ఇదే వ్యంగ్యం అంటే''

''అలాగా! మీకు ఎదుటివాళ్ల మనోభావాల్ని అర్థం చేసుకోవటం ఇంత బాగా తెలుసని నాకు తెలీదు సుమండీ!''

''నేనా? ఆవులిస్తే పేగులు లెక్కపెడ్తాను తెలుసా?'' అన్నాడు కాలర్ ఎగరేస్తూ.

''నాకిప్పుడు ఆవలింతలు రావటం లేదు లెండి!''

''ఇవాళేమైంది నీకు?'' అన్నాడు విస్తుపోతూ.

''ఎప్పుడూ ఒకే రకంగా వుంటే బోర్ కొడుతుందనీ..''

''ఇంతకీ వంట మొదలెట్టేదేమయినా వుందా? లేదా?''

''వంటా..వంటా..వంటా... జీవితంలో అది తప్ప మాట్లాడటానికి మరేదీ లేనట్టు..నా వల్ల కాదు దేవతా!''

''ఆవిడెవరు?''

''వుంది లెండి! అయినా మీరేం మొగుడండీ బాబూ? పెళ్లాం ముచ్చటగా హోటల్కెళ్దాం అంటే..''

''తప్పుతల్లీ..మొగుడ్ని అలా నిలదీయకూడదు.''

''అనసూయే బెటర్! 'తప్పుతల్లీ' మరీ బోర్గా వుంది అత్తయ్యా!''

''నీకు మా ఇద్దర్నీ చూస్తుంటే మరీ వేళాకోళంగా వుంది కదూ!'' అన్నాడు తీవ్రంగా చూస్తూ.

''అబ్బే..అంత గొప్ప అభిప్రాయం లేదు లెండి!''

''అన్సూయా!'' అరిచాడు.

''ఈమాత్రానికే అంత ఫైర్ కాకండి! మీకిష్టమైన వంకాయకూర చేయాల్సింది నేనే అని గుర్తుపెట్టుకోండి! అవునూ..ఇంతకీ ఉల్లికారం వేశా? అల్లం పచ్చిమిర్చితోనా?''

''ఏదో ఒకటి చేసి తగలడు! అవతల టైం అవుతోంది.''

''ఇవాళ 'వంకాయమ్మ' ఐమీన్ 'వెంకాయమ్మ' ఇంతవరకూ వచ్చి తగలడలేదు. ఏం రోగమొచ్చిందో..అంట్లన్నీ తోమాలి. బట్టలు ఉతకాలి. ఇళ్లన్నీ తుడవాలి..'' అంటూ రాగం తీస్తూ పాత సినిమాల్లోని హీరోయిన్లా ఉత్తుత్తిగా కళ్లు తుడుచుకుంది.

ఎట్టకేలకు ఆనందరావు నవ్వాడు. మహాముచ్చటపడిపోతూ-

''ఇప్పుడు నువ్వెంత ముద్దొస్తున్నావో తెలుసా?'' అన్నాడు.

''తప్పుతండ్రీ! పట్టపగలు పెళ్లాన్ని పట్టుకుని..'' అనబోయింది అనసూయ.

''అది నా డైలాగు!'' అంటూ పూజగదిలోంచి అరిచింది సక్కుబాయి.

''ఔను కదూ! సారీ అత్తయ్యా! మీరు వెంటనే అందుకోకపోతే- నిద్రపోతున్నారనుకున్నాను''

''నిద్రేమిటి నీ మొహం! అమ్మగారు చేసేది పూజ!'' ఆనందరావు.

''ఔనౌను. వెరైటీ పూజ''

''మాటలు కట్టిపెట్టి పనిలో దూకు. నాకు ఆఫీసు టైం అయిపోతోంది!'' అన్నాడు అసహనంగా.

''ఆ సంగతి అలా వుంచండి! అవునూ..నా డౌటు! తరాలు గడుస్తున్నా, శతాబ్దాలు దాటుతున్నా ఆడదాని తలరాత మారటం లేదెందుకని? ఆడదాన్ని ఇంటి చాకిరీ చేయించే ఈ బూర్జువా సంప్రదాయం నశించాలి.''

''తప్పుతల్లీ..చాకిరీ అనుకోకూడదు!''

''ఎందుకు కూడదని అడుగుతున్నా అత్తయ్యా!''

''అన్సూయా!'' అరిచాడు మళ్లీ ఆనందరావు.

''మరీ అంతలా అరవకండి! టి.వి. ఎగిరి కిందపడగలదు. అయినా ఏదో కుట్టినట్టు-పుట్టినట్టుండి ఈ అరుపులేమిటో గోల!'' విసుక్కుంది.

''ఆలీశం అయింది అమ్మగోరూ..'' అంటూ వెంకాయమ్మ వచ్చింది, గబగబా లోపలికి.

''అబ్బ! గుండెల మీంచి ఎంత బరువు దింపావే! మెనీ మెనీ థాంక్స్!''

వెంకాయమ్మ చీపురు పుచ్చుకుని హాల్లోకొచ్చింది.

''అవునూ. ఇంతాలశ్యం ఎందుకైంది? రాత్రి మీ ఆయన తాగొచ్చి తన్నాడా?'' అనడిగింది అనసూయ.

''లేదమ్మా. నాకే ఓ చుక్క ఎక్కువై నాలుగేశాను వాడ్ని!'' అంది ముసి ముసిగా నవ్వుతూ.


''హేవిటీ?'' అంటూ తెగ ఆశ్చర్యపడిపోయింది అనసూయ.

''సరె..సరె. త్వరగా పని తెమల్చు. అవతల నాకు టైమైపోయింది.'' అన్నాడు చిరాకుపడుతూ ఆనందరావు.

''ఇరవయ్యో శతాబ్దం మహిళ అంటే నువ్వే వెంకాయమ్మా! శభాష్!'' అంది మెచ్చుకుంటూ అనసూయ.

''లేకపోతే ఏంది సెప్పండి! రోజూ తాగొచ్చి నన్ను కుళ్లబొడిసేయటమేనా? నేనూ మడిసినే! ఓ పాలి వాడ్ని తంతే తెలుసొచ్చుద్దనీ..''

''తప్పు వెంకాయమ్మా! మొగుడ్ని పట్టుకుని అలా తన్నకూడదు. ఆడదానికి మొగుడు దైవంతో సమానం!''



'సక్కుబాయి.

''మీరూరుకోండి పె మ్మగోరూ..మేమూ సీమూ-నెత్తురున్న వోళ్లం. పట్టా పడుండమంటే ఒల్లకోం''

''నువ్వు నాకు చాలా న బ్చావ్ వెంకాయమ్మా! నీకో ఇంక్రిమెంట్ శాంక్షన్ చేశాను నెల నుంచీ!'' అంది అనసూయ.

ఈ పొగడ్తతో వెంకాయ మ్మ రెచ్చిపోయింది. మఠం వేసుకుని హాల్లో రిగ్గా కూర్చుంది.

''అసలూ... సిన్నమ్మ గారూ..నాను పుట్టిన ప్పట్నించి చూస్తున్నాను లో కం తీరు..అదేంటో ఆడదాన్ని రాసి రంపాన పె ట్టడమే ఈ మగసచ్చి నోళ్లంతా! ఇదేం పనని ఒక రూ బుద్ధి సెప్పరు. అసలూ మనమే బుద్ధిలేనో మమ్మా! మన బతు కంతా తీసికెళ్లి ఆల్ల సేతు ల్లో పెట్టి-ఆడాడించి నట్టు ఆడటం! ఎందుకు ఎందుకు సేయా లిప్పా? నాను పాసి పని సే స్కుని సంపాదిత్తన్న దాంటో సగం కూడా నా మొగుడు సంపాదిం చడు. అది ఆడి ఏడుపు. అసలూ ఈ మగో ల్లంతా సుప్పనాతివోల్లమ్మా ' అంటూ మొదలె ట్టింది.

''అన్సాయా!'' అం టూ మళ్లీ అరిచాడు ఆనందరావు.

''అరవకండి! పక్కింట్లో పసిపిల్ల దడుచు కుంటుంది! వంకాయ కూ చేస్తానన్నాగా?''

''అదే ఎప్పుడు? ఎప్పు ని? అవతల ఆఫీసు టైం అవుతోంటే మధ్య ఈ న్యూసెన్స్ ఏమిటి?'' అన్నాడు కోపంగా.

''ఓ స్త్రీ హృద యఘోష మీకు న్యూసెన్స్‌గా అని స్తోందా? మార రండీ..మీరు మారరు. మీ మగజాతి మారదు!'' అంది కసిగా.

''తప్పుతల్లీ....'' సక్కుబాయి.

''భగవతీ!'' అరిచింది అనసూయ ం-నిస్పృహ యంగా.

''భగవతీనా? ఆవిడె వరు?'' అడిగాడు అర్థం కాక.

''వుందిలెండి! అసలు నేను కాపరానికొచ్చిన కొత్తల్లో - మీ అమ్మ 'తప్పుతల్లీ! ఇ క దు..అలా' అని గైడెన్స్ ఇస్తుంటే చాలా సంబర పడిపోయాను. ఇంత సౌమ్యంగా, ఆప్యాయంగా మాట్లాడే తల్లిలాంటి అత్త దొరికినందుకు ముచ్చ టపడిపోయాను. ఆ మురిపెం మున్నాళ్ల ముచ్చ టైంది. 'తప్పుతల్లీ!' అన్నది నా ఇంటిపేరు అయి నట్లు అస్తమానం ప్రతి మాటకీ అందుకుంటూ ఇలా హింస పెట్టడం కొత్త టెక్నిక్ అని తర్వాత అర్థమైంది లెండి!''

''హు..అందుకే ఆడదానికి ఆడదే శత్రువ న్నారు''

''మీలాంటి వాడే ఎవరో అనుంటారు మాకూ మాకూ తగవులు పెట్టటానికి. అసలు మీ మగజాతికే ఈర్ష్య ఎక్కువ. ఆడవాళ్లంతా ఏక మైతే మీకు పుట్టగతులుండవని తెలుసు. అందుకే ఈ వంకర మాటలు! అసంబద్ధపు సిద్ధాం తాలు!''

''ఇవాళ నీకేదో అయింది. పొద్దున లేచిన పటి నుంచీ చూస్తున్నాను''

''చూడండి! బాగా చూడండి! నేనూ చూస్తున్నాను మిమ్మల్ని! బ్రష్ చేసుకుని దర్జాగా కుర్చీలో కూర్చుని అన్నీ అందుకుంటూ పూరికే అరవటం తప్ప మరోపని లేదు. హు... మీకూ మాకూ మధ్య ఎందుకు ఈ వ్యత్యాసం!''

''తప్పుతల్లీ! ఈ సృష్టిలోనే వుంది అది! ప్రశ్నించే అధి కారం లేదు మనకు!'' సక్కుబాయి.

''సృష్టిలో కాదు. మీ బుర్రలో వుంది. అధి కారం లేదన్నదెవరు?''

''మా బాగా సెప్పారమ్మా! అసలూ ఆడదాని కాలి గోటికక్కూడా సరిపోరీ మొగోల్లంతా!''

''ఛీ! ఛీ! అగ్నికి వాయువు తోడయినట్లు ఈ వెంకాయమ్మకక్కూడా ఏదో అయింది. ఇదిగో నేను పోతున్నా!'' అంటూ చొక్కా వేసుకుని ఆనందరావు వీధిలోకి చక్కా బోయాడు.

''ఇదే..ఇదే మగవాడి ధీమా. నువ్వొండి పెట్ట కపోతేనేం? వీధిలో బోలెడు హోటళ్లున్నాయ నేగా ఆ ధీమా? హు..చూస్తాం..ఎన్నాళ్లో! ఈ జులుం ఇంకానా? ఇక పై సాగదు!'' అంటూ తెగ ఆవేశపడిపోయింది అనసూయ.

''తప్పుతల్లీ! అంత ఆవేశం పనికిరాదు. భూదేవంత ఓర్పు-శ్రీదేవంత సిరీ..''

''దేవేరంత దర్పం వుండాలంటారు అంతేగా? ఓ.కె. ప్రస్తుతం నేనా మూడ్‌లోనే వున్నాను. ఆ దేవుళ్ల పెళ్లాలందరూ అంతేగా! హాయిగా కాలుమీద కాలు వేసుక్కూచుంటారు'' అంటూ కుర్చీలో కాలుమీద కాలు వేసుక్కూచుని వెనక్కి జారగిలబడి- ''వెంకాయమ్మా! నీకివాళ హాలిడే! హాయిగా ఎంజాయ్ చెయ్. వెళ్లు..ఇవాళ మా ఇంట్లో వంటా-పెంటా లేదు. సో..నీకిక్కడ పనేం వుండదు!'' అని డిక్లేర్ చేసింది అనసూయ.

సక్కుబాయి రెండు చెంపలూ వాయించుకుని 'అపరాధం స్వామీ' అంటూ కోడలి తరఫున క్షమాభిక్ష వేడుకుంటూ దేవుడి ముందు సాష్టాంగపడింది.

## తెలివైన ఆర్తీ అగర్వాల్

'దాపరికంలేని తార'- ఈ బిరుదు ఆర్తీ అగర్వాల్‌కే సరిపోతుంది. ఎందుకంటే సినిమాల్లో ఒళ్లు దాచుకోదు. ఆదాయంపన్ను లెక్కల కోసం నల్లడబ్బు దాచుకోదు. పట్టుమని పది సినిమాల్లో నటించకుండానే తన పారితోషికాన్ని విపరీతంగా పెంచేసింది. 'నిర్మాతలు ఎంతయినా ఇస్తామం టున్నారు. అలాంటప్పుడు నేనెక్కువగా అడిగానని ప్రచారం చేయడం సబబు కాదు. వాళ్లిస్తేనే కదా నేను తీసుకుంటున్నాను' అంటూ తెలివిగా జవాబిస్తోంది.

-మానస

